




మంగళవారం 10-3-2026 పేజీలు : 7

# ఏమిటి ధైర్యం..

7 లో..

## కబ్జాలకు తెగబడుతున్న కావేరి ఫ్యాక్టరీ యజమాన్యం

- బలవంతులకు డబ్బులు బాధితులకు బెదిరింపులు... పై అధికారులతో కుమ్మకు
- బాధితులు రైతులు చేస్తున్న ఫిర్యాదులు కలెక్టర్ దృష్టికి రాకుండా పైరవీలు
- అంబారెడ్డి చెరువులో మధ్యలో నుండి కడీలు ఎఫ్ టి ఎల్ అంతా మలినాల డంపులు
- ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు రైతులు కోరుతున్నారు

# ఘనంగా పాచి బండ్ల ఊరేగింపు

## తునికిలో ముగిసిన శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు





కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 9: మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించారు

మిగతా 4లో...

## ప్రభుత్వ భూమిపై కన్నేసిన

# రాజకీయ నాయకులు..

5 లో..





3 లో..

## మెరుగైన ఒప్పందాలు, కార్మిక సంక్షేమం సిఐటియుకే సాధ్యం

# మహిళలు ఏ పాత్రనైనా సామర్థవంతంగా నిర్వహించగలరు

**జహీరాబాద్, మార్చ్ 09(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని తుంకుంట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్క రించుకొని మహిళలతో సమావేశం జరిపి తదనంతరశీ ఇంటికి ఒక తులసి మరియు వివిధ రకాల పూల మొక్కలను ఇచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినరు. జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మట్లాడుతూ రెండు రెక్కలూ బలంగా ఉంటేనే పక్షి ఎగరగలదు. అలాగే, మానవాళి ప్రగతి పథంలో నడవా లంటే స్త్రీలు-పురుషులు; సమాజానికి రెండు వైపులా సమానమైన శక్తిగా నిలబడాలి. సమభావన అన్నది ఇంటి నుండే ప్రారంభం కావాలి. సమాజ నిర్మాణంలో స్త్రీలు నిజమైన ఆర్కిటెక్టు. తోటి వనితలను ప్రోత్సహించడం అండగా నిలవడం, వారి కాళ్లపై వారు నిల బడేందుకు సహకరించడం ఆలోచనాపరులైన మహిళలందరి కర్తవ్యం అన్నారు. ఈ



కారీక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుజాత, చంద్రకళ, స్వప్న, సుజాత, ఈశ్వరమ్మ, మమత అంజలి, చంద్రమ్మ, లక్ష్మమ్మ, పవిత్ర, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పొలం వద్దకు అధికారి ప్రత్యక్షంగా వెల్లాలి

**-ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**కొల్చారం ( ప్రజాజ్యోతి )09 మార్చి:** రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే పంట వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వ్యవసాయ అధికారులకు సూచించారు.మే 10 వ తేదీ లోపు అన్ని పంటల నమోదుకు చివరి తేదన్నారు. సోమవారం కొల్చారం మండలం అప్పాజీ పల్లిలో పంట నమోదు యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల నమోదుకు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయిలో ప్రయివేట్ సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంట సర్వే కి శ్రీకారం చుట్టింది. జియో-రిఫరెన్స్ చేయబడిన కాడాస్ట్రల్ మ్యాప్లు వున్న గ్రామాలలో ప్రయివేట్ సర్వేయర్లూ కేంద్ర ప్రభుత్వం యాప్ లో పంట నమోదు చేస్తారు. కాడాస్ట్రల్ మ్యాప్ అందుబాటులో లేని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ యాప్ ) లో పంట నమోదు చేస్తారు అన్నారు. ప్రతి రైతు పొలం వద్దకు (వాలంటీర్) అధికారి ప్రత్యక్షంగా వెళ్లి ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు అప్లోడ్ చేసేందుకు క్రాప్ బుకింగ్ పేరుతో మొబైల్ యాప్ తీసుకువచ్చిందన్నారు. పంట నమోదు వివరాలను మొబైల్ యాప్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని



సూచించారు. రైతులు ఏపంట వేశారు. వాటికి ఏమైనా తెగుళు ున్నాయా అనేది గుర్తించి తీసిన ఫొటోను అక్కణ్నుంచే యాప్లో అప్లోడ్ చేస్తున్నట్లు వివరించారు.జియో ట్యాగింగ్ ద్వారా ఆ సర్వే నంబరు పొలం నుంచే అప్లోడ్ చేశారా? లేదా అనేది వ్యవసాయశాఖ గుర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో 2,85,774 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 39827 ఎకరాలు నమోదు చేసినట్లు తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాదికారి దేవుకుమార్, సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్, ఉప సర్పంచ్ మల్లేశం, ఎఓ శ్వేత, ఏఈఓ లు ఉన్నారు.

# మహిళలు విద్యాబోధనలో మార్గదర్శులు

**-ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక సన్మానం**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 09:** వెల్దుర్తి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ ముందుగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సమాజానికి నిజమైన వెన్నెముకలని, మహిళలు విద్యావంతులు అయితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ మీరు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, విజయ్ మోహన్, ఖదీర్, రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్ పాల్గొన్నారు. అలాగే మహిళా ఉపాధ్యాయులైన అర్చన, నవనీత, అమూల్య, శైలజ, వాణిశ్రీ, జయసుధ, పద్మజ, రేణుక, రాధిక పాల్గొన్నారు.

# జల 'కళ' పుష్కలంగా కాలేశ్వర 'గంగ'

**- కాలేశ్వరం కాలువాలో జలసవ్వడి**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** ఒకవైపు మండే ఎండలు.. మరోవైపు అద్దంలా మెరిసిపోయే స్వచ్ఛమైన జలాలు! సోమవారం నర్సాపూర్ మండలంలోని మహమ్మదాబాద్ శివారులో కాళేశ్వరం ప్యాకేజీ-19 కాలువ ఇప్పుడు సరికొత్త జలకళను సంతరించుకుంది. కాలువ నిండా పుష్కలంగా చేరిన నీరు, ఏమాత్రం మాలిన్యం లేకుండా తేటగా కనిపిస్తుండటం విశేషం. చూస్తుంటే అది కాలువలా కాకుండా, ఆకాశమే నేలకు దిగివచ్చిందా అన్నట్లుగానీలిరంగులోమెరిసిపోతోంది. **అద్దంలాంటినీరు..అబ్బురపరుస్తున్నదృశ్యం!** సాధారణంగా కాలువల్లో నీరు కాస్త మట్టి రంగులో ఉండటం సహజం. కానీ, ఇక్కడి నీరు మాత్రం ఈత కొలనులోని నీటి మాదిరిగా అత్యంత శుభ్రంగా ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. కాలువ అడుగు భాగం కూడా కనిపిస్తుందా అన్నంత స్వచ్ఛంగా ఉండటం అటుగా వెళ్లే బాటసారులు తమ వాహనాలను నిలిపి ఈ జలసవ్వడిని తిలకిస్తున్నారు. ఆ నీటి స్వచ్ఛతకు ముగ్ధులైన కొందరు యువకులు ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఎడారిలాంటి ప్రాంతంలో సాగరం పుట్టుకొచ్చిందా అన్న చందంగా ప్యాకేజీ-19 కాలువ జలకళతో తొణికిసలాడుతోంది. కాలువ గట్టు వెంట నిలబడి చూస్తే చల్లని గాలి, స్వచ్ఛమైన నీరు మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని స్థానిక రైతులు చెప్పసాగారు.



# సంబరాల్లో మునిగిపోయిన భారత్. గ్రామీణ పల్లె యువత

**కల్హే ర్. 9.మార్చి. ప్రజా జ్యోతి..** భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. యువత రోడ్లపైకి వచ్చి జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తున్నారు. బాణసంచా కాలుస్తూ డాన్సులతో హోరెత్తిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో ని. పల్లె పట్నం ఊరువాడ తండా వీధి నాది నీది కాకుండా దేశం మొత్తం ప్రపంచకప్ గెలిచిన సంబరాలను నిర్వహించుకుంటున్నారు హైదరాబాద్ సచివాలయం ఎదుట జాతీయ జెండాలతో ర్యాలీ తీశారు. అటు విశాఖలో అమ్మాయిలు సంబరాల్లో తేలిపోయారు.కల్హే ర్. ఉపసర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ సర్పంచ్ కోడి గంగారాం బృందం యువకులు యువతులు బసవేశ్వర చౌక్ వద్ద సంబరాలను అంబరాన్ని అందినట్టు పటాకాలను కాల్చడం జరిగింది జై భారత్ మాత జై ఇండియా జై కిసాన్ జై జవాన్ అనే నినాదాలు



# పీహెచ్ డి పట్టపొందిన డాక్టర్ ఓం ప్రకాష్ విట్టల్ కు ఘన సన్మానం

**నారాయణఖేడ్ మార్చి 9 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలం ఉట్పల్లి ఉత్పల్లి గ్రామంలోనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తిమ్మాపూర్ నాగమ్మ పండరి, వార్డు మెంబర్ సభ్యులు జమీర్ రాజ్వాన, సాల్మన్, డాక్టర్ డి ఓంప్రకాష్ హిమబిందు, సురేఖ, పంచాయతీ కార్యదర్శి భీమ్ నాయక్ మరియు పి హెచ్ డి పట్టా పొందిన డాక్టర్ ఓం ప్రకాష్, విఠల్ కి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రదానుపాధ్యాడు మాణిక్, ఉపాధ్యాయుడు సాయి కిరణ్ , అర్జున్ , మరియుగ్రామ ప్రజలు మంగలి రమేష్, కుమ్మరి నగేష్ గ్రామ యువకులు శశికాంత్, సుభాష్, శ్రీకాంత్ రెడ్డి,నగేష్, రాజు తదితరులు పాల్గొన్నరు.



# రాయికోడ్‌లో ఇఫ్తార్ విందు



రాయికోడ్ మార్చి 09 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు మొల్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించే విధంగా పండుగలను అందరూ కలిసి జరుపుకోవాలని అన్నారు.కులమతాలకు అతీతంగా సమాజంలో ఐక్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఇఫ్తార్ విందు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరిస్తూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విఠల్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్, వరం మాజీ వైస్ చైర్మన్ తుకారం,గ్రామ ఉపసర్పంచ్ శివకుమార్, నాయకులు శంకర్ సెట్, విఠల్ రావు కులకర్ణి, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం, వార్డు నెంబర్ సభ్యులు ఆబేద్ అలీ, నర్సింలు, రాజు, రవి, సిద్దు స్వామి తదితరులు మరియు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తిని కలసిన కలెక్టర్



మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 09 : జిల్లా న్యాయమూర్తి నీలిమను కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మర్యాదపూర్వకంగా మొక్క అందించి కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, న్యాయ పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు.జిల్లాలో ప్రజలకు వేగవంత మైన న్యాయ సేవలు అందించేందుకు పరిపాల న ,న్యాయ వ్యవస్థ పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ వివరించారు.

## శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలుగా ఉండాలి

**-జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 9: మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి జాతర ఉత్సవాలకు సోమవారం రోజున జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారి శివప్ప స్వాగతం పలుకుతూ మల్లేష్ గౌడ్ గారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలుగా ఉండాలని పంటలు బాగా పండి రైతులు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ గౌడ్ వెల్మకన్నె మాజీ సర్పంచ్ రాజేందర్ బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.



# వెల్దుర్తి మండల విద్యాశాఖలో తాత్కాలిక మార్పులు

**నూతన మండల విద్యాధికారిగా కె బుచ్చ నాయక్**



వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 09: వెల్దుర్తి మండల విద్యాధికారి ఎన్ సీతారాం అనారోగ్య కారణాలతో 04-03-2026 నుండి 04-04-2026 వరకు సెలవులో ఉన్న నేపథ్యంలో, మండల విద్యాధికారి బాధ్యతల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ తాత్కాలిక ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు శివంపేట మండల విద్యాధికారి కె బుచ్చ నాయక్ కి వెల్దుర్తి మండల విద్యాధికారి (వీజూ) బాధ్యతలను అదనపు బాధ్యతలుగా అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణం అమల్లోకి వచ్చిందని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కె బుచ్చ నాయక్ వెల్దుర్తి మండల విద్యాధికారి బాధ్యతలను నిర్వహించనున్నట్లు అధికారికంగా వెల్లడించారు.

## మెరుగైన ఒప్పందాలు, కార్మిక సంక్షేమం సిఐటియుకే సాధ్యం

- నిరంతరం కార్మికుల పక్షం సిఐటియు
- సీఐటీయూలో భారీగా చేరిన వివిధ యూనియన్స్ కార్మికులు
- మహీంద్రా ట్రాక్టర్స్ లో సిఐటియు ను భారీ మెజారిటీతో గెలిపించండి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు సీఐటీయూలో భారీగా చేరిన కార్మికులు




జహీరాబాద్, మార్చ్ 09(ప్రజా జ్యోతి న్యూస్): కార్మిక సంక్షేమం, కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు చేయడంలో సిఐటియుకు సీఐటీయూ నే మేటి అని యాజమాన్యాల మెడలు వంచి కార్మికులకు మేలు చేసేందుకు సీఐటీయూ ఎప్పుడు ముందుంటుందని గతంలో మహీంద్రాలో, జిల్లా, రాష్ట్రంలో ఎప్పుడైనా సిఐటియుకు మాత్రమే భారీ వేతన ఒప్పందాలు చేసిన చరిత్ర ఉందని ఈసారి కూడా మహేంద్ర ట్రాక్టర్ కార్మికులు సిఐటియు ను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు అన్నారు. సోమవారం మహీంద్రా ట్రాక్టర్ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పూర్తిస్థాయిలో కాలరాస్తున్నాయని హక్కుల సాధనకు ఒకవైపు ఉద్యమిస్తూ మరోవైపు పరిశ్రమల స్థాయిలో కార్మికులకు మెరుగైన వేతనం ఒప్పందాలు చేస్తూ ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తూ కార్మిక సంక్షేమానికి సీఐటీయూ కృషి చేస్తుందని అన్నారు. గతంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన వేతన ఒప్పందాలే కార్మికులకు మేలు చేశాయని మహీంద్రాలలో మరోసారి కార్మికులను మోసం చేయడానికి వస్తున్న యూనియన్స్ ను తిప్పి కొట్టాలని సీఐటీయూ ను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం, అనేక రకాల సౌకర్యాలు హక్కులను సాధించేందుకు అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ యూనియన్స్ నుండి సీఐటీయూ లో కార్మికులు భారీ సంఖ్యలో చేరటం జరిగింది, వీరికి చుక్క రాములు సీఐటీయూ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ నాయకులు గణేష్ వంశీకృష్ణ వివిధ యూనియన్స్ నాయకులు నరసయ్య సిహెచ్ నరేష్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అభివృద్ధి కోసం ఆలోచన చేయండి


**- మహిళా సంఘం భవనం వేరే చోట నిర్మించండి - పైతర గ్రామస్తులు డిపిఓ కు వినతి పత్రం అందజేత**




కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 09: భవిష్యత్తు అభివృద్ధి కోసం ఆలోచన చేస్తూ మహిళా సంఘం భవనాన్ని వేరే చోట నిర్మించాలని మండలంలోని పైతర గ్రామస్తులు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మంజూరైన మహిళా సంఘం భవన నిర్మాణానికి తాము అడ్డు కాదని, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అణువుగా ఉన్న ఖాళీ స్థలంలో మహిళా సంఘం భవనం నిర్మించడం వలన భవిష్యత్తు కు ఇబ్బందికరంగా ఉంటుందని డిపిఓ దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంటుందని దానితోపాటు పక్కనే ఉన్న ఖాళీ స్థలంను కలుపుకొని నూతన పంచాయతీ భవనం నిర్మిస్తే బాగుంటుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా డిపిఓ యాదయ్య స్పందిస్తూ కొల్చారం ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా బేగం కు ఫోన్ చేసి భవిష్యత్తు భవన నిర్మాణాల కోసం ఆలోచన చేస్తూ గ్రామసభ ద్వారానే పనులు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామసభలు లేకుండా పనులు ఎట్లా చేపడుతారని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు చూపుతోనే గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ భవనాలు ఇరుకు గదులుగా ఉండ కూడదన్న సంకల్పంతో దాదాపు రూ.13 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా విశాలంగా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని గ్రామస్థులు గుర్తు చేశారు. అప్పట్లో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వల్ల పనులు చేపట్ట లేకపోయారని, ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనంలోనే పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఇరుకుగా మహిళా సంఘ భవనం నిర్మించడం సరైనది కాదని, వేరే చోట నిర్మించేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుమ్మరి భూమయ్య, బోయిని అంతయ్య, బట్ట స్వామి, పుట్టి శివ, మరెల్లి ప్రభాకర్, ఆకుల కార్తీకరాజు, మాదబోయిన శేఖర్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పాచి బండ్ల ఊరేగింపు
# తునికి లో ముగిసిన శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 9:**
మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించారు డప్పు వాయిద్యాలతో శివసత్తుల నాట్యాలతో అమ్మవారి ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు జరిపారు సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శనం చేసుకుని వారి వారి మొక్కలు తీర్చుకున్నారు అమ్మవారికి వడి బియ్యము నూతన వస్త్రాలు సమర్పించారు మరికొంతమంది భక్తులు అమ్మవారికి మేకపోతులతో కోడిపుంజులతో వారి వారి మొక్కులను తీర్చుకున్నారు పొరుగు దండాలు సమర్పించారు. . అనంతరం రాత్రి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఈవో రంగారావు సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి రెనోవేషన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేశారు సోమవారం రోజు తో ఆలయం వద్ద జాతర ఉత్సవాలు ముగిశాయి సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి జాతర ఉత్సవాలలో పాల్గొని వారి మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్ ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, రెనోవేషన్ కమిటీ సభ్యులు,నారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాములు,ప్రభాకర్ చారి,రాజశేఖర్, పర్వతాలు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లు బండ సాయ గౌడ్ ,చల్ల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి పెద్దలు శ్రీహరి, కిరణ్ గుప్తా, మాణిక్య రెడ్డి అమర్ సింగ్ గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**జాతరలో గట్టి బందోబస్తు** :నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ ఆలయం వద్ద జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌడిపల్లి ఎస్సై అమరేందర్ రెడ్డి చిలప్చెడ్ ఎస్సై నర్సింలు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. **భక్తుల సౌకర్యార్థం ఉచితంగా ఆటోలలో ప్రయాణం**:శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని సుదూర ప్రాంతాల నుండి భక్తులు రావడంతో భక్తులకు ప్రయాణం కోసం ఇబ్బందులు తలెత్తకుండా తునికి గ్రామం నుండి అమ్మవారి ఆలయం వరకు ఆటోలలో ఉచితంగా ప్రయాణం చేయడానికి ఆటోలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయం ఈవో రంగారావు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈవో రంగారావు తెలిపారు.



# శ్రీనల్ల పోచమ్మ ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలి
## -జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 9:**మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల గత మూడు రోజులుగా శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద కొనసాగుతున్న జాతర ఉత్సవాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సోమవారం రోజున పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలుగా ఉండాలని అమ్మవారి దయ అందరిపై ఉండాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఆలయ ఈవో రంగారావు , సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, రేనోవేషన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామ గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ సాయిలు కొండల్ రెడ్డి, సాయ గౌడ్ కాంతారావు నాయికోటీ రాజు, అల్మాయిపేట ఎల్లం, అమర్ సింగ్, రాజు నాయక్, విద్యాసాగర్ రావు, పోల నవీన్, సందీప్ కుమార్, సురేష్, శంకర్, శేఖర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో పరిశుభ్రతపై కలెక్టర్ ఫోకస్
## -తడి, పొడి చెత్త వేరు చేయాలని ప్రజలకు సూచనలు
## -పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 09:**ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం తూప్రాన్ డంపింగ్ యార్డును జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవీందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గణేష్, వైస్ చైర్మన్ సమత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటిస్తూ కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో నిమ్మరసం తాగడం వల్ల ఐరన్ పెరుగుతుందా
## చల్లదనం ఇస్తుందా లేక ఇంకేమైనా లాభాలు ఈ విస్తూ కొల్ప్ విషయాలు మీకు తెలుసా









**కల్హేర్9.మార్చి.ప్రజా జ్యోతి :**
వేసవి కాలంలో ఎటు చూసినా నిమ్మకాయల బండ్లు చల్లదనానికి నిలువెత్తు మనోవికాసానికి హత్తుకున్నట్టు రకరకాల రుచులలో ఆకట్టుకుంటున్న నిమ్మరసం యొక్క లాభనష్టాలు కొలపే విషయాలు వెల్లడి. నిమ్మ రసం నేరుగా శరీరంలో ఐరన్‌ను ఉత్పత్తి చేయదు, కానీ మనం తినే ఆహారంలోని ఐరన్‌ను శరీరం గ్రహించేలా చేయడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. సాధారణంగా మనం తీసుకునే ఆహారంలో రెండు రకాల ఐరన్ ఉంటుంది. మాంసాహారం ద్వారా లభించే 'హీమ్' ఐరన్ సులభంగా శరీరానికి అందుతుంది, కానీ పప్పు ధాన్యాలు, ఆకుకూరలు మరియు కూరగాయల ద్వారా లభించే 'నాన్-హీమ్' ఐరన్‌ను శరీరం అంత త్వరగా గ్రహించలేదు.ఇక్కడే నిమ్మరసం ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకంగా మారుతుంది. నిమ్మరసంలో పుష్కలంగా ఉండే విటమిన్ సి (ఆస్కార్బిక్ యాసిడ్), నాన్-హీమ్ ఐరన్‌ను శరీరం సులభంగా శోషించుకోగలిగే రూపంలోకి మారుస్తుంది. శాస్త్రీయంగా చెప్పాలంటే, మీరు తీసుకునే ఐరన్ ఫుడ్‌తో పాటు కొంచెం నిమ్మరసం కలిపి తీసుకుంటే, ఐరన్ గ్రహణ శక్తి దాదాపు మూడు రెట్లు పెరుగుతుంది.అయితే చాలామంది చేసే పొరపాటు ఏమిటంటే, ఐరన్ ఎక్కువగా ఉండే ఆకుకూరలు లేదా వేపుళ్లను తిన్న వెంటనే టీ లేదా కాఫీ తాగుతుంటారు. వీటిలో ఉండే టానిన్లు, కెఫిన్ ఐరన్ గ్రహణను అడ్డుకుంటాయి. దానికి బదులుగా, భోజనం మీద నిమ్మరసం చల్లుకోవడం లేదా ఒక గ్లాసు నిమ్మరసం తాగడం వల్ల రక్తహీనత (ఎనీమియా) సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చు.నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ కేవలం రుచిని పెంచడమే కాకుండా, శరీరంలోని మెటబాలిజంను క్రమబద్ధీకరించి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడటానికి పరోక్షంగా దోహదపడుతుంది. కేవలం ఐరన్ టాబ్లెట్లు దోహదపడుతున్నాయి కావున ప్రతి ఒక్కరు సరియైన సమయాన్ని అనుసారం నిమ్మరసాన్ని ఉపయోగించుకోవాలి ప్రకృతిని కాపాడండి చదనాన్ని పెంచండి ప్రకృతి విలయ నుంచి సృష్టించింది మన వాతావరణ కాలుష్యాన్ని మన ముందు తరాల వారికి మంచి వాతావరణ ఇవ్వడానికి దోహదపడండి.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు





**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 09:**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శివ్వంపేట మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం షేక్ చాంద్ పాషా సోదరులు గ్రామంలోని ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి శివ్వంపేట గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అలాగే గ్రామ పాలకవర్గ సభ్యులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

## కేజీబీవీ, యు ఆర్ ఎస్, సర్వశిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇవ్వాలి

**-సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలి**

**-టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు**



**అందోలు, మార్చి09, (ప్రజాజ్యోతి):** కేజీబీవీ, యు ఆర్ ఎస్, సర్వ శిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇవ్వాలని,సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు అన్నారు. సోమవారం అందోల్, వట్టిపల్లి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్ ) ఆధ్వర్యంలో కేజీబీవీ, యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మూడు దశల పోరాట కార్యక్రమం నిర్వహించారు. మొదటి దశలో భాగంగా అన్ని పాఠశాలలు ఎం ఆర్ సి ల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా కేజీబీవీ అందోల్ మరియు వట్టిపల్లి నందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ.. కేజీబీవీ ల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించకుండా తాత్సారం చేయడం సమంజసం కాదని, వారికి వెంటనే సమాన పనికి సమాన వేతనంలో భాగంగా బేసిక్ పే వర్తింపజేయాలని, వాళ్ళ సర్వీస్ కు రక్షణ కల్పిస్తూ రెగ్యులరైజ్ చేయాలని, హెల్త్ కార్డ్స్ వర్తింపజేయాలని, సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, కేర్ టేకర్లు నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ అందోల్ మరియు వట్టిపల్లి పాఠశాల ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి

**- కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డా.ఆదెప్ప**





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఆదెప్ప పిలుపునిచ్చారు. సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డా.హుస్సేన్ మార్గదర్శకత్వంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన వాతావరణంలోనే ఏకాగ్రతతో చదువుకోగలమని పేర్కొన్నారు.**ముమ్మరంగా శుద్ధీకరణ పనులు:**ఎన్ఎస్ఎస్-2 అధికారి శ్రీనివాస్ పర్యవేక్షణలో విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేపట్టారు. ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను, పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. విద్యార్థినీ విద్యార్థుల మూత్రశాలలను శుభ్రం చేయడంతో పాటు, తాగునీటి కుళాయిల వద్ద నిలిచిన మురుగునీటిని తొలగించి శుచిగా మార్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, రవికుమార్, శ్రీనివాస్, హేమంత్ కుమార్, రాజు, రాములు, ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై కన్నేసిన రాజకీయ నాయకులు

- తోగర్ పల్లి, మల్కాపూర్ గ్రామప్రభుత్వ భూముల్లో దౌర్జన్యం
- పంచాయతీ అనుమతి లేకుండా పల్లె ప్రకృతి వనం చెట్లు తొలగింపు
- కొండాపూర్ అధికారులపై రాజకీయ ఒత్తిడి- ప్రభుత్వ భూముల్లో రాజకీయ నేతల పెత్తనం
- భూములు కోల్పోయిన వారికి ఇండ్ల జాగా అడిగితే మౌనం
- మేము చెప్పినట్టు వినకపోతే ట్రాన్స్ఫర్ చేస్తామని ఇబ్బందులు ఎందుకు
- ప్రభుత్వం అండతో మండల అధికారులపై వత్తిడి ఎందుకు









**కొండాపూర్ ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని మల్కాపూర్ సర్వేనెంబర్ 101/2 స్మశాన వాటిక,,తోగర్పల్లి, గ్రామ శివారులోని 418 సర్వే నెంబర్ లో పంచాయతీ అనుమతులు లేకుండానే పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో చెట్లు తొలగించి డంపింగ్ యార్డ్ను తొలగించడం కొండాపూర్ మండలంలో కలహాలం నెలకొంది. గ్రామ మాజీ సర్పంచ్ మౌనిక శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 418లోని ప్రభుత్వ అసైన్డ్ భూమిలో బృహత్ పల్లె ప్రకృతి వనం కోసం సుమారు 8 ఎకరాల్లో వివిధ రకాల మొక్కలు నాటి ఆరు సంవత్సరాలుగా పెంచి మంచి వనంగా అభివృద్ధి చేశామని తెలిపారు. ఒక ఎకరంలో డంపింగ్ యార్డ్ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటీవల ఒక ప్రైవేట్ పరిశ్రమ ప్రతినిధులు గ్రామపంచాయతీకి సమాచారం ఇవ్వకుండా, అవసరమైన అనుమతులు లేకుండానే అక్కడి చెట్లను తొలగించి డంపింగ్ యార్డ్ను తీసివేశారని తెలిపారు. చర్చి, బీరప్ప గుడి, మసీదు సర్వమత ప్రార్థనా స్థలాలకు గ్రామపంచాయతీ భూమిని కేటాయించినప్పటికీ అక్కడికి వెళ్లే దారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని . ప్రభుత్వం సంబంధిత శాఖల ద్వారా దారి ఏర్పాటు చేసి, సర్వమతాల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 2012లో రైతుల నుండి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ఇంటి స్థలాలు ఇవ్వలేదని, తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెట్లు తొలగించిన ప్రాంతంలో మళ్లీ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ను కోరారు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్.**






# పరిసరాల పరిశుభ్రత ప్రజల ఆరోగ్యం కోసం వ్యాయామం

**99 రోజుల ప్రగతి ప్రణాళికలో ఫైవ్ కే రన్**

**అంగన్వాడి ఆర్పీలు విద్యార్థులు కౌన్సిలర్లు చైర్మన్ వైస్ చైర్మన్ ల తో ర్యాలీ**

**ప్రజల అవగాహన తోని అభివృద్ధి పరిసరాల పరిశుభ్రత మున్సిపల్ చైర్మన్ గ జవాడ లావణ్య నాగరాజ్**




**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 9:** రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక 9 రోజుల కార్యక్రమాలలో భాగంగా రామయంపేట పట్టణంలో నాలుగవ రోజు మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో 5 రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు ఆర్పీలు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది రామయంపేట పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త పోగుచేసి మున్సిపాలిటీకి అందియాలని నినాదాలు చేశారు ఆరోగ్యం కొరకు నడక పరుగు వ్యాయామం చేయాలని నినాదాలు చేశారు. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం అభివృద్ధి కొనసాగుతుందని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు మాట్లాడుతూ జీవించడానికి సుఖమైన పరిశుభ్రమైన వాతావరణం కావాలని కోరారు దీని కొరకు పరిసరాలను పరిశు భ్రతం ఉంచుకొని వేరుచేసి మునిసిపాలిటీలకు అందించాలని కోరారు. ముఖ్యంగా ఆరోగ్యంతో పాటు బలమైన శరీర సౌష్టవాన్ని పెంచుకోవడానికి వ్యాయామం తప్పనిసరి అవసరం అన్నారు. ఏదో రకంగా నడక పరుగు ఆటలు వ్యాయామం కార్యక్రమాలను ప్రతి కుటుంబంలో నిర్వహించుకోవాలని ఆమె కోరారు ఆరోగ్యవంతమైన తెలంగాణ కావాలని అందుకోసం ఈ కార్యక్రమాలను నిర్వహించాలని ఆమె అన్నారు. బిజెపి కౌన్సిలర్ జంగంపల్లి శంకర్ గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారానే దేశంలో ప్రతి రాష్ట్రంలో పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. తడి చెత్త పొడి చెత్త కార్యక్రమాన్ని కేంద్రము ఏర్పాటు చేయడం జరిగిందని దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దాని కొనసాగించడం ఎంతో లాభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వాడు సభ్యుడు గ జవాడ నాగరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరంసప్ప. మూడో వార్డు సభ్యుడు రవి నాయక్. దేవుని రంజిత్. మధ్యల మాధవి. వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్. మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏమిటి ధైర్యం..కబ్జాలకు తెగబడుతున్న కావేరి ఫ్యాక్టరీ యజమాన్యం

- బలవంతులకు డబ్బులు బాధితులకు బెదిరింపులు... పై అధికారులతో కుమ్మకు
- బాధితులు రైతులు చేస్తున్న ఫిర్యాదులు కలెక్టర్ దృష్టికి రాకుండా పైరవీలు
- అంబారెడ్డి చెరువులో మధ్యలో నుండి కడీలు ఎఫ్ టి ఎల్ అంతా మలినాల డంపులు
- ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు రైతులు కోరుతున్నారు



**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 9:**

తెలంగాణ కాదు కనీసం తెలుగు వారు కాదు కానీ మన ప్రాంతంలో విచ్చలవిడిగా అక్రమణాలు కొనసాగిస్తూ ఎదిరించిన బలవంతులకు బహుమతులు డబ్బులు బాధితులకు బెదిరింపులు అణచివేతలు ఇది చిన్న శంకరంపేట మండలంలోని కావేరి స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యపు చరిత్ర 20 సంవత్సరాల క్రితం ఎకరాల భూమిని మాత్రమే ఫ్యాక్టరీ తగినంత కొనుగోలు చేసిన తర్వాత తమ మలిలాల డంపుల్ చేయడానికి ఫ్యాక్టరీని విస్తరించడానికి రైతుల వద్ద కొంత భూమి కొనుగోలు చేసిన తర్వాత పక్కనే ఉన్న మూడు కుంటలను ఫ్యాక్టరీలో కలుపుకున్నట్టు స్థానికులు ఆధారాలతో చెబుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు అప్పటి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా నోరు మెదకపోవడంతో దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇది చాలదు అన్నట్టు అంబారెడ్డి చెరువును బఫూ జోన్ ఎఫ్టిఎల్ లో కూడా మలినాలను డంపు చేయడానికి ఏకంగా రోడ్డు ని కూడా వేసుకోవడం విచిత్రంగా మారింది పక్కన మలినాలు పడి పంటలు నాశనం అవుతున్న రైతులు నెత్తినూరు మొత్తుకొని ధర్నాలు చేస్తున్న యాజమాన్యం తన పని తాను చేసుకోబోతున్న అధికారులు ఏ మాత్రం కూడా చర్యలు తీసుకోకుండా యాజమాన్యానికి ఇస్తున్నారని బాధితులు వాపోతున్నారు .మరి విచిత్రమైన కంటే కంటికి కనిపిస్తున్న అంబారెడ్డి చెరువులో సగం నుంచి కదిలివేయడం చెరువు కూడా తనదే అనడం ఎఫ్.టి.ఎల్ బఫ్ జోన్లలో రోడ్లు వేసి తిప్పర లతో టన్నులకు మలినాలను పోస్టు డప్పు చేస్తూ విచ్చలవిడిగా ఇలా స్థానికంగా ఉన్న వారు కూడా గజం జాగా కబ్జా చేయలేని పరిస్థితుల్లో భయపడుతుంటే మరో రాష్ట్రం నుంచి వచ్చిన యాజమాన్యం ఎకరాలకు ఎకరాలు కుంటలు చెరువులను కబ్జా చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తుంటే ఏం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ కార్యాలయం నుండి ఫ్యాక్టరీ చేస్తున్న కబ్జాలకు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# రామాయపల్లి బీరప్ప జాతరలో భక్తి సందడి

**భక్తి భావంతో భక్తులతో కలిసి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 09:**
వెల్దుర్తి మండలం రామాయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి బీరప్ప మరియు పోచమ్మ జాతరలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు.జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం మాట్లాడిన ఆమె బీరప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఉప్పులింగాపూర్ గ్రామంలో సర్పంచ్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆమె ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, రామయ్యపల్లి గ్రామ సర్పంచ్ పావని మహేందర్, మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# దశాబ్దకాలం నీటి సమస్యకు చెక్.- గుండ్లపల్లి ఎస్సీ కాలనీలో శాశ్వత పరిష్కారం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 09:**
శివ్వంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యకు ప్రముఖ నాయకుడు చింతల వెంకట్ రామ్ రెడ్డి ప్రత్యేక చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది.వారి ఆధ్వర్యంలో పబ్బన్న కుంట వద్ద బోరు మోటర్ ఏర్పాటు చేసి సుమారు ఒక కిలోమీటర్ పైప్‌లైన్ ద్వారా ఎస్సీ కాలనీకి మంచినీటి సరఫరా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్,ఉప సర్పంచ్ మస్కూరు సత్యనారాయణ,వార్డ్ మెంబర్లు ఉప్పునూతల దత్తు గౌడ్,ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్,బోల సదానందం,మస్కూరి సంతోష్ పరుశురాం,మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య,గొర్రె సత్యనారాయణ రెడ్డి,బజారి మల్లారెడ్డి,బజారి శ్రీనివాస్ రెడ్డి,ఎం.డి.మొహీనుద్దీన్,నక్కలపల్లి మల్లేష్ యాదవ్,పెంజర్ల మహేష్ యాదవ్,పెంజర్ల ఆనంద్ యాదవ్,విభూతి రాజు,కుల్లా కుమార్,మస్కూరి ప్రేమ్ దాస్,కొంతాన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ బొల్లారం కుమార్,టేకులపల్లి రవీందర్ రెడ్డి,వార్డ్ మెంబర్లు ఉప్పరి సంతోష్,సారా శంకర్ లాల్,గుండు వేణు,గొల్ల వెంకటేష్ తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.దశాబ్ద కాలంగా ఎస్సీ కాలనీలో కొనసాగుతున్న నీటి ఎద్దడి సమస్య చింతల వెంకట్ రామ్ రెడ్డి కృషితో పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# సింగీతం గ్రామంలో ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందు



**రాయికోడ్ మార్చి 09 (ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని సింగీతం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ బాలయ్య ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు సామాజిక సౌహార్దం, ఐక్యతను కాపాడుతూ పండుగలను కలిసి జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫిక్ మియా, గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూసా పటేల్, మహరిఫ్ అలీ, వీరేశం, మొగులయ్య, ఆమ్జద్ జఫ్ఫా తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దీనుల సేవయే ధ్యేయం

**- నిరుపేదలకు అండగా 'ప్రజాసేవా స్వచ్ఛంద సంస్థ'**

**- ఎన్జీఓ డైరెక్టర్ సత్యగౌడ్, ఫీల్డ్ కోఆర్డినేటర్ సంతోష**




**నర్సాపూర్/కౌడిపల్లి (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని కొత్త చెరువు తండాలో 'ప్రజాసేవా స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో సోమవారం అనాథ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. సమాజంలో ఆదరణ కోల్పోయిన అనాథలు, నిరుపేదలు, వృద్ధులు మరియు ఆర్థిక స్థోమత లేని చిన్న పిల్లలకు అండగా నిలిచి, వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ ఆశ్రమాన్ని స్థాపించినట్లు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డైరెక్టర్ సత్యగౌడ్, ఫీల్డ్ కోఆర్డినేటర్ సంతోష తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే సమాజంలోని ధనవంతులు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో మల్లేష్, రాజు, స్వప్న, శేఖర్, నరేష్, స్మిత, తండావాసులు పాల్గొన్నారు.

# ఆరోగ్య లక్ష్మి కమిటీ చైర్మన్‌గా జటోత్ సుజాత హరీష్ నాయక్

**కేసముద్రం,మార్చి 9(ప్రజా జ్యోతి) :**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మి నగర్ హరిజన వాడ అంగన్వాడి సెంటర్లో సంబంధిత ఐసిడిఎస్ అధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతన ఆరోగ్య లక్ష్మి కమిటీకి కేసముద్రం మున్సిపాలిటీ 1 వ వార్డు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీ నాయక్ ని ఆరోగ్య లక్ష్మి కమిటీ చైర్మన్ గా ఎన్నుకున్నారు.అదేవిధంగా గర్భిణీలు బాలింతలు 11 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో గార్లపాటి అనిత, జడకంటే పుష్పలీల అంగన్వాడి ఆయా నరసింగశీ రేణుక, అమినాఅనూష,సౌందర్య,ప్రశాంతి,ప్రవళిక,సరిత,మాదవి, కృష్ణవేణి,ఆశ వర్కర్లు నాగమణి,విజయ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ "గోల్డెన్ బాణం" చల్ల దిశ

**పదేళ్ల ప్రాయం.. గురి తప్పని బాణం!**



**కొత్తగూడ మార్చి 9 ప్రజాజ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం, సాదిరెడ్డిపల్లి గ్రామంలో పుట్టిన ఈ చిరుత.. హనుమకొండలో ఐదో తరగతి చదువుతూనే విలువిద్యలో విశ్వరూపం చూపిస్తోంది. రాష్ట్ర స్థాయి అండర్-10 ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించి, తెలంగాణ గడ్డపై తిరుగులేని టాపర్‌గా నిలిచింది.""తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి - కళావతి గారి మనవరాలిగా, శ్రీధర్ రెడ్డి - మయూరి దంపతుల ముద్దుల కూతురిగా కుటుంబానికి. తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది."ఈ నెల 28న జరగబోయే నేషనల్ లెవల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో మన రాష్ట్రం తరపున దిశ ప్రాతినిధ్యం వహించబోతోంది. జాతీయ వేదికపై మన బాణం గెలవాలి.. మన దిశ చరిత్ర సృష్టించాలని పలువురు మండల వాసులు

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

**- చిన్నారుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు**



**మరిపెడ,మార్చి 9 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పల సోమన్న సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం,విద్యా కార్యకలాపాలు,హాజరు నమోదులనుపరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత,వంట విధానంపై సర్పంచ్ ప్రత్యేకంగా ఆరా తీశారు. చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సమయానికి, నాణ్యంగా అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులతో మాట్లాడిన సర్పంచ్ కేంద్రంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచాలని,చిన్నారుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. పిల్లలకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

# నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**గార్ల మార్చి 9 ( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్టం లోని గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న భాషా పండితులు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే ఉన్నతీకరించాలని కాంట్రాక్ట్ రెసిడెంట్స్ టీచర్లను (సిఆర్ టి) వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేడు హైదరాబాదు లో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద చేపడుతున్న నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా టి డబ్ల్యూ ఎ హెచ్ ఎస్ గార్ల పాఠశాల యందు ఉపాధ్యాయులను ఉద్దేశించి టి పి టి ఎఫ్ గార్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పాపావత్ యాదగిరి గుగులోత్ బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ జోగయ్య తో పాటుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పట్టణ ప్రజల సంక్షేమమే లక్ష్యం ఎమ్మెల్యే రోహిత్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి





**మెదక్ టౌన్ (ప్రజా జ్యోతి) మార్చి 9 :**
మెదక్ బల్దియా ప్రజల సంక్షేమ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అంశాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీలో చైర్మన్ కానుగ రాధిక అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రోహిత్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతి వార్డు కౌన్సిలర్ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పట్టణంలో రైతు బజార్ వద్ద పార్కింగ్, మరియు సీసీ రొడ్లు, మంచి నీళ్ల ట్యాంకర్ లు కావాలని నూతన కౌన్సిలర్లు ఎమ్మెల్యే ని కోరారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దంతి నరేష్ గౌడ్, కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, రాము తదితర సిబ్బంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సొంత భూమిలో నిర్మాణంపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేయడం దారుణం: గ్రామ నాయకుల ఆవేదన

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 09:**
శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలోని పాత బంజరు భూమిలో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనం నిర్మాణానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రామారం నర్సింలు,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చేగూరి కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రం శివ్వంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,గ్రామానికి చెందిన చేగూరి కుమార్ గౌడ్ సొంత భూమిలో మహిళా సమైక్య భవనం నిర్మాణం జరుగుతున్న సమయంలో మూడు పిల్లర్లు అక్రమంగా నిర్మించారని అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. తమ పార్టీ నాయకుడి భూమిలో ఎందుకు పిల్లర్లు నిర్మిస్తున్నారని ప్రశ్నించినందుకు తమపై అక్రమంగా కేసు నమోదు చేయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన సమయంలో పంచాయతీ కార్యదర్శి అక్కడ లేకపోవడంతో ఏం జరిగిందో అతనికి తెలియదని,అయినప్పటికీ కొందరు నాయకుల మాటలు నమ్మి శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో తమపై ఫిర్యాదు చేయడం దుర్మార్గమని ఆరోపించారు. మహిళా సమైక్య భవనం నిర్మాణంలో భాగంగా కుమార్ గౌడ్ భూమిలో సుమారు రెండున్నర అడుగుల మేర ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని,కనీసం భూమి యజమానికి సమాచారం ఇవ్వకుండా ఈ చర్యలు చేపట్టడం అన్యాయమని వారు అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ వార్డు సభ్యులు అనిత ఆంజనేయులు,చేగూరి రాజేష్ గౌడ్,నీరుడి శేఖర్,లక్ష్మి కుమార్ గౌడ్,నాయకులు వినోద్ కుమార్ గౌడ్, నాగచరణ్ రెడ్డి,రాఘవేందర్ గౌడ్,నర్సారెడ్డి,బాచుపల్లి సత్యనారాయణ,ప్రవీణ్,శ్రీనాథ్,మహేష్, కుమ్మరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పిలవని పేరంటానికి వెళ్తున్నారా జర జాగ్రత్త

**- ఆహ్వానం లేకుండా ఫంక్షన్‌కు వస్తే జైలు- ఫంక్షన్ హాల్ ముందు హెచ్చరిక బోర్డు**




**మరిపెడ,మార్చి9(ప్రజాజ్యోతి):**
పెళ్లిళ్లు,శుభకార్యాలకు ఆహ్వానం లేకుండా కొందరు ఫంక్షన్ హాల్స్ కు రావడంపెరుగుతుండటంతో ఓ ఫంక్షన్ హాల్ యజమాని వినూత్న నిర్ణయంతీసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ ముందు ఆహ్వానం లేకుండా ఫంక్షన్‌కు రావద్దు అని హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేయడం స్థానికంగాచర్చనీయాంశమైంది. ఫంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమాలకు ఆహ్వానం లేకుండానే కొందరు వచ్చి భోజనంచేసివెళ్లిపోతున్నారని,దీంతో కార్యక్రమాలు నిర్వహించేవారికి అసౌకర్యం కలుగుతోందని హాల్ యజమాని సోషల్ మీడియాలో హల్చల్ అవుతుంది. ఈ పరిస్థితుల కారణంగా కొంతమంది తమ హాల్లో ఫంక్షన్లు నిర్వహించేందుకు ముందుకు రావడం తగ్గిందని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు ఫంక్షన్ హాల్ ముందు ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి, ఆహ్వానం లేకుండా ఎవరైనా ఫంక్షన్‌కు వస్తే 441 సెక్షన్ కింద 3 నెలల జైలు శిక్షతో పాటు రూ. 5,000 జరిమానా విధించబడుతుంది అని హెచ్చరిక జారీ చేశారు. ఈ బోర్డు చూసిన స్థానికులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కొందరు యజమాని చర్యను సమర్థిస్తుండగా, మరికొందరు ఇది వినూత్నమైన హెచ్చరికగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.